# జీవశాస్త్ర ఉపాధ్యాయుడు - లక్షణాలు, బాధ్యతలు

1. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు కలిగి ఉండాల్సిన గుణాలు?

జ. 1) ప్రణాళిక రచయిత 2) నమోదు చేసే వ్యక్తి 3) మార్గదర్శకుడు 4) నిర్వాహకుడు
5) అన్వేషకుడు 6) సౌకర్యశక్తి 7) సమన్వయ కర్త 8) మధ్యవర్తి

2. నిర్ణీత కాల వ్యవధిలో లక్ష్యసాధన కోసం గుణాత్మకంగా, నిర్మాణాత్మకంగా, సమగ్రంగా, ఆచరణ సాధ్యమయ్యే పథకాన్ని తయారు చేసేది?

జ. ప్రణాళిక రచయిత

3. మంచి ప్రణాళిక రచయితకు ఉండాల్సిన లక్షణం?

జ. దూరదృష్టి

4. పాఠ్యప్రణాళిక రచనకు పునాది?

జ. సిలబస్‌లో నిర్దేశించిన పాఠ్యాంశాలు

5. పాఠ్యప్రణాళిక పథక రచనలో ఏ స్థాయిలో ఉండే విద్యార్థులను దృష్టిలో పెట్టుకోవాలి?

జ. మధ్యస్థాయి

6. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల అభిరుచులకు పెంపొందించడానికి సైన్స్ లైబ్రరీ, సైన్స్ కార్నర్ ప్రవేశపెట్టి , పాఠ్యపుస్తకాలు, చిత్రాలు, సమాచారకర పత్రాలు, పటాలు, పోస్టర్లు సేకరించడం ప్రోత్సహిస్తారు. ఇది ఉపాధ్యాయుడి ఏ గుణాన్ని తెలియచేస్తుంది?

జ. నిర్వాహకుడు

7. ఉపాధ్యాయుడు విద్యార్థి కుటుంబం, సంస్థ ప్రణాళిక, పాఠ్య ప్రణాళిక, పాఠ్యేతర ప్రణాళిక, సమాజంతో సత్సంబంధాలు ఏర్పరచుకొంటారనేది ఏ లక్షణాన్ని తెలియచేస్తుంది?

జ. సమన్వయ కర్త

8. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వివిధ సందర్భాల్లో పరిశీలించిన, గ్రహించిన సమాచారాన్ని క్రమపద్ధతిలో భద్రపరుస్తారు. ఇది ఉపాధ్యాయుని ఏ లక్షణాన్ని తెలియచేస్తుంది?

జ. నమోదు చేసే ఉత్పత్తి

9. ఉపాధ్యాయుడు వృత్తి సామర్థ్యాలను పెంచుకోవడానికి సెమినార్‌లు, వర్క్‌షాప్స్, కాన్ఫరెన్స్‌లు, రిఫ్రెషర్ కోర్సులు హాజరవడం వల్ల ఉపాధ్యాయుడు ఏ స్థానంలో ఉండవచ్చు?

జ. అన్వేషకుడు

10. ఉపాధ్యాయుడు ఓర్పు నేర్పుతో విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాల్లో, నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను సాధించడంలో ఏ విధంగా ప్రవర్తించాలి?

జ. మధ్యవర్తిగా

11. ఆవిష్కరణకు దారితీసే క్రియాశీల సృజనాత్మక ప్రక్రియలో ఉపాధ్యాయుడి పాత్ర?

జ. సౌకర్యశక్తి

12. సైన్స్ క్లబ్బులు, పాఠ్య పుస్తకాల ద్వారా చదివి గ్రహించిన విషయాలను ఎంతవరకు గ్రహించారో తెలుసుకోవడానికి ఉపాధ్యాయుడు తయారుచేసుకునే పరీక్షలు?

జ. శోధన సూచికలు

13. విద్యార్థి ప్రవర్తన, పరివర్తనలపై అధిక ప్రభావం చూపేది?

జ. ఉపాధ్యాయుడు

14. ఓ జాతి అభివృద్ధి ప్రధానంగా ఏ అంశాలపై ఆధారపడి ఉంటుంది?

జ. 1) పరిశుభ్రత – ఆరోగ్యం 2) విద్య 3) పోషణ – ఆహారం 4) ఆర్థికాభివృద్ధి

15. ఉపాధ్యాయుడు వివిధ సందర్భాల్లో పరిశీలించిన విషయాలను నమోదు చేయడానికి కలిగి ఉండాల్సింది?

జ. ఊహాశక్తి, సృజనాత్మకత, ఓర్పు

16. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు విషయ సేకరణ, సమీకరణ, రికార్డు చేసి విద్యార్థుల్లో చర్చ పెట్టే సమయంలో పాటించాల్సింది?

జ. ఖచ్చితత్వం

17. జీవశాస్త్ర ఉపాధ్యాయుడు ప్రతిరోజు తప్పకుండా చేయవలసింది?

జ. తన దైనందిన కార్యక్రమాలు డైరీలో నమోదు చేసుకోవాలి

18. పాఠశాల సంస్థాగత ప్రణాళికను మెరుగుపరుచడానికి ఉపయోగపడేది?

జ. సూక్ష్మ పాఠ్య ప్రణాళిక

19. ప్రతి విద్యార్థి ఎవరిని అనుకరించి పరివర్తన చెందుతాడు?

జ. ఉపాధ్యాయుడు

20. ఉపాధ్యాయుడు పరీక్ష పత్ర రూపకల్పనలో దేని ఆధారంగా విషయాలకు ప్రాధాన్యత కల్పించాలి?

జ. బ్లూ ప్రింట్

21. ఆచారాలను, మూఢ నమ్మకాలను, ఉద్రేకాలను ఆధారం చేసుకోకుండా సాక్ష్యాల ఆధారంగా రికార్డు చేయడం వల్ల ఉపాధ్యాయుల్లో పెంపొందే లక్షణం?

జ. వైజ్ఞానిక వైఖరి

22. బోధనాభ్యసన కృత్యాలలో ఉపాధ్యాయుడు తన హక్కుగా పరిగణించాల్సిన అంశాలు?

జ. ప్రయోగాలు చేయడం, నూతన కల్పనలను ప్రవేశపెట్టడం

23. ''విద్యయే జాతిని సమర్థించగలదు. అటువంటి విద్య సామర్థ్యాన్ని పెంపొందించడం, మిగిలిన అంశాల కంటే, ఉపాధ్యాయుడి సామర్థ్యం, నడవడి అత్యంత ప్రధానమైనవి'' అని ఉపాధ్యాయుడి పాత్రను పేర్కొన్నది?

జ. కొఠారి కమిషన్

24. ఉపాధ్యాయ వృత్తిలో చేరిన తర్వాత విద్యాభివృద్ధి కోసం ఇచ్చే విద్యను ఏమంటారు?

జ. ఇన్‌సర్వీస్ ఎడ్యుకేషన్

25. వేసవి తరగతులను ఏర్పాటు చేసే సంస్థలు?

జ. UGC, NCERT

26. వ్యక్తిగత, గ్రూపు స్టడీ కోసం బోధనా సామాగ్రిని రూపొందించడంలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడానికి ఆవశ్యకమైనవి?

జ. వర్క్‌షాప్‌లు

27. పాఠ్య విషయ సంబంధం అయిన కొత్త అంశాలను, నూతన బోధనా పద్ధతులను తెలపడం ఏ కోర్సుల ఉద్దేశం?

జ. రిఫ్రెషర్ కోర్సులు

28. మనిషికి హృదయం ఎంత ముఖ్యమో, జీవశాస్త్ర ఉపాధ్యాయుడికి అంత ముఖ్యమైంది?

జ. కాలక్రమ పట్టిక

29. పాఠశాల కార్యక్రమాలను ప్రభుత్వాధికారులు కనీసం ఎంత కాలానికి ఓసారి పర్యవేక్షించాలి.

జ. సంవత్సరానికొకసారి

30. బోధనా పటిమల విషయమై వర్క్‌షాపు నిర్వహించినవారు?

జ. NCTE

31. ప్రజ్ఞా సంబంధమైన విషయాలు ఏ బోధనా పటిమలో ఉన్నాయి?

జ. జ్ఞాన బోధనా పటిమలు

32. జ్ఞానేతర నైపుణ్యాలు ఉన్న బోధనాపటిమలనేమంటారు?

జ. సాధన పటిమలు

33. విలువలు, వైఖరులు సాధనపరచడం ఏ బోధనా పటిమ?

జ. భావావేశ పటిమలు

34. సూక్ష్మబోధన ఎపుడు ప్రారంభించారు?

జ. 1960

35. సూక్ష్మబోధన అనేది ఓ నియంత్రణ వ్యవస్థ అని పేర్కొన్నది?

జ. ఎలెన్, ఈవో

36. సూక్ష్మబోధన తరగతి పరిమాణంలోను, తరగతి కాలంలోను తగ్గించిన బోధన వ్యూహం అన్నది?

జ. డి.డబ్ల్యు.ఎలెన్

37. సూక్ష్మబోధన నైపుణ్యాలు రూపొందించి, గుర్తించినవారు?

జ. CASE, Baroda

38. సూక్ష్మబోధనా విధానాన్ని 3 దశలుగా విభజించినవారు?

జ. జె.సి.క్లిఫ్

39. సూక్ష్మబోధన చక్రంలోని సోపానాలు?

జ. 1) పథక రచన 2) బోధన : 5–10 నిమిషాలు 3) పరిపుష్టి : 10 – 15 నిమిషాలు
4) పునఃపథక రచన: 10 – 15 నిమిషాలు 5) పునఃబోధన : 5–10 నిమిషాలు
6) పునః పరిపుష్టి : 10 – 15 నిమిషాలు

40. తారాదేవి రిపోర్టు ప్రకారం జీవశాస్త్ర ఉపాధ్యాయుడికి 100 పీరియడ్లు కేటాయిస్తే, వాటిలో తరగతి బోధనకు కేటాయించుకోవాల్సిన పీరియడ్లు ?

జ. 60

41. తారాదేవి రిపోర్టు ప్రకారం జీవశాస్త్ర ఉపాధ్యాయుడికి 100 పీరియడ్లు లభిస్తే అందులో క్షేత్ర పర్యటనల కోసం, ప్రాజెక్టుల కోసం కేటాయించాల్సిన పీరియడ్లు?

జ. క్షేత్ర పర్యటనల కోసం – 20 పీరియడ్లు
ప్రాజెక్టుల కోసం – 20 పీరియడ్లు

42. నిరంతరం జ్ఞాన సముపార్జన చేసి ఆధునిక జ్ఞానాన్ని పిల్లలకు అందచేయగలిగిన ఉపాధ్యాయుడు ఎటువంటి లక్షణాన్ని కలిగి ఉంటాడు?

జ. అన్వేషకుడు

43. తెలివైన విద్యార్థి, వెనకబడిన విద్యార్థి ఇద్దరూ సమానంగా అభ్యసన జరిపేటట్లు చూడడంలో ఉపాధ్యాయుని పాత్ర?

జ. మధ్యవర్తి

44. విద్యార్థి శాస్త్రీయవైఖరిని ఏర్పరచుకొని ఆదర్శవ్యక్తిగా రూపొందడానికి విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయుడు ఏ గుణాన్ని కలిగివుంటాడు?

జ. మార్గదర్శకుడు

SAKSHI